క్లుప్తంగా

ఓటరు జాబితాపై అవగాహన



సంగుపేటలో మాట్లాడుతున్న ఆర్డీఓ పాండు

వట్‌పల్లి(అందోల్): అర్హులైన యువతి, యువకులు తప్పనిసరిగా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని అందోల్ ఆర్డీఓ పాండు అన్నారు. మండల పరిధిలోని సంగుపేట గ్రామంలో శుక్రవారం ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో బీఎల్‌ఓలు ఓటుహక్కు నమోదు చేసుకోనివారిని గుర్తించి ఓటరుగా పేర్లు నమోదు చేసుకునేవిధంగా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఆంథోని, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖర్, అంగన్‌వాడీ టీచర్ ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

మసీదు పునర్నిర్మాణానికి శంకుస్థాపన

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో పీర్ల మసీదు పునర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకుడు శివరాజ్ పాటిల్ రూ2లక్షల సొంత నిధులను అందజేయడం అభినందనీయమన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తొంట యాదమ్మ, సర్పంచ్ శ్రీహరి, ఎంపీటీసీ భాస్కర్, ఉపసర్పంచ్ జాన్ సుభాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, నాయకులు సుధీర్ రెడ్డి, జలీల్, రహీం, జంగయ్య, మల్లేశం, వీరయ్య, అంబమ్మ, జమీర్, హుస్సేన్, ఆసిఫ్, రాములు పాల్గొన్నారు

క్యాలెండర్ ఆవిష్కరణ

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజుగౌడ్, రాష్ట్ర నాయకులు సురేందర్‌గౌడ్, శంకర్‌గౌడ్, విశ్వంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఝరాసంగం(జహీరాబాద్): 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సంజీవరావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాలలో స్వీప్ కార్యక్రమం ద్వారా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని దౌల్తాబాద్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలను శుక్రవారం సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని చెట్ల కింద చిన్న పెద్ద తేడా లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అదేవిధంగా వివిధ క్రీడాపోటీలను నిర్వహించిన గెలుపొందినవారికి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటు చేయడం సంఘ ఐక్యతకు నిదర్శనమని ఎంపీటీసీలు వీరేశం, ఇందిరా సతీష్, సర్పంచ్ వెంకటేశ్వర్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని నస్తీపూర్ వెలుగు గ్రామఖ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీడీ సూర్యారావు, డీపీఎం కొమురయ్య, శ్రీదేవి ఏపీఎం దేవేందర్ సీసీలు మహేష్ నాగరాణి కల్పన వీఓఏ ప్రవీణ్, గ్రామ సంఘం అధ్యక్షురాలు సువర్ణ, కార్యదర్శి యాస్మిన్, పాల్గొన్నారు.

మదర్సా సందర్శన

జహీరాబాద్ టౌన్: ఆల్ ఇండియా ముస్లిం మతపెద్ద జమాతే ఉలమాహింద్ నాయకులు హజ్రత్ మౌలానా సయ్యద్ అసద్ మదని శుక్రవారం జహీరాబాద్ సందర్శించారు. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని ఉద్గీర్‌కు వెళుతూ పట్టణంలోని రంజోల్‌లోని మదర్సాను సందర్శించారు. టీఎస్‌ఐడీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు తన్వీర్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వివేకానందుడి బాటలో పయనిద్దాం

- ఎమ్మెల్యే సంజీవరెడ్డి
- ఘనంగా వివేకానందుడి జయంతి

నారాయణఖేడ్: ప్రతిఒక్కరూ వివేకానందుడి బాటలో పయనించాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్‌లో వివేకానంద జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుడి విగ్రహానికి ఎమ్మెల్యేతో పాటు వివిధ ప్రజా, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం తపస్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవిష్కరించారు.

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): వివేకానందుడు యువతకు ఆదర్శమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం అన్నారు. మండల పరిధిలోని ఆత్మకూర్ గ్రామంలో వేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ తొంట యాదమ్మ, సర్పంచ్ గంగన్న, ఎంపీటీసీ సత్యనారాయణ, సంతోష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ సంగమేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ శేట్, నాయకులు శివరాజు పాటిల్, అంజన్న, అమరేందర్‌రెడ్డి, వివేకానందు యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు టౌన్: భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానంద అని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద యుత్ సభ్యులు నవీన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, సాయితేజ, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, నరేందర్‌రెడ్డి, వార్డుసభ్యులు రవీందర్, తలారీ ఆంజనేయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో...

వివేకానంద జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గణిత విభాగాధిపతి ప్రొఫెసర్ మోతహర్ రెజా, ఎన్ఎస్ఎస్-ఎన్సీసీ సమన్వయకర్తలు, డాక్టర్ పీసీ నాగేంద్రకుమార్, అజయలతో పాటు స్టూడెంట్ లైఫ్ అధికారి జియో సిరిల్ పాడివర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వట్‌పల్లి(అందోల్): అందోలు మండల పరిధిలోని చందంపేట గ్రామంలోని పాఠశాల వద్ద వివేకానంద విగ్రహాన్ని సర్పంచ్ నవపేట నాగిరెడ్డి ఆవిష్కరించారు. వివేకానందుడి జయంతి సందర్భంగా సర్పంచ్ తన సతీమణి చంద్రమణి జ్ఞాపకార్థం సొంతంగా రూ.లక్ష ఖర్చు చేసి విగ్రహాన్ని తయారు చేయించారు. మాజీ ఉప సర్పంచ్ అవుసలి శ్రీశైలం, ఉపసర్పంచ్ సత్యనారాయణ, వార్డుసభ్యులు నర్సింహారావు, వినోద్‌కుమార్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఖేడ్‌లోని శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో...

వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఖేడ్‌లోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో 1997-98 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన దివంగత కేశవరావు స్మారకార్థం ఆయన తల్లిదండ్రులైన నర్సింగ్‌రావు, నిర్మలబాయి దంపతులతో పాటు అదే బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు రూ.1.51లక్షలతో తరగతి గదిని నిర్మించారు. అఖిల భారత సాధు సంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్, పూర్వ ప్రధానాచార్యులు సంజీవరెడ్డి, ఆచార్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): వివేకానందుడి జయంతిని జిన్నారం, కిష్టాయిపల్లి గ్రామాల్లో యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పించారు. వావిలాలలో ఎంపీపీ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు.

మునిపల్లి(అందోల్): బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మకర సంక్రాంతిని పురస్కరించుకుని విద్యార్థులు ముగ్గులను వేశారు. సిద్ధారెడ్డి, సుధాకర్, మారుతి, రవి, ఉదయ్‌ప్రసాద్, అబ్బయ్య, రమేశ్, గ్రంథాలయ అధికారి రమేశ్, రాచన్న, సాయిబాబా పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని న్యాల్‌కల్, హద్నూర్, గంగ్వార్, రేజింతల్ తదితర గ్రామాల్లో వివేకాందనుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ల్‌కల్‌లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వివేకానందుడి విగ్రహానికి వివేకానంద యూత్ అసోషియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో హద్నూర్ ఎస్ఐ రామానాయుడు నివాళులు అర్పించారు. వీహెచ్‌పీ, భజరంగళ్, వివేకానంద యూత్ అసోషియేషన్ సభ్యుల పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ఏవీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు వోతే చంద్రశేఖర్ సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): అందోల్-జోగిపేట మున్సిపాలిటీ కేంద్రంలో వివేకనందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకనంద సేవా సమితి సభ్యులు, స్ఫూర్తి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు వివేకనందుడి విగ్రహానికి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ అరుకుమార్‌గౌడ్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, సుమన్, నవీన్ పాల్గొన్నారు.



నారాయణఖేడ్: స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని కొన్యాల, లింగాపూర్ సిరిపుర, పల్పనూర్ గ్రామాల్లో వివేకానందుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని అనంతసాగర్, మారేపల్లి, గొల్లపల్లి, గుంతపల్లి, మల్లెపల్లి గ్రామాల్లో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు జయవర్ధన్, శివశంకర్, సత్యనారాయణ, శ్రీకాంత్, మధుగౌడ్, చరణ్‌గౌడ్ పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): నేటి తరం యువతకు వివేకానంద ఆదర్శనీయమని భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప అన్నారు. భారతినగర్ కమాన్ వద్ద వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, సీఐ నరేందర్‌రెడ్డి, ఎస్ఐ శశికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్: వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయమని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా అధికారులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని పద్మశాలి భవనంలో మహా రక్తదాన శిబిరం నిర్వహించారు. రుధిర బ్లడ్ బ్యాంక్ హైదారాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 176 మంది యువకులు రక్తదానం చేశారు. పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు రాజేష్, మోహన్, వినోద్, విఠల్, విఠల్, జగన్నాథం పాల్గొన్నారు.



సదాశివపేట రూరల్: వివేకానంద విగ్రహావిష్కరణలో నాయకులు, యువకులు



వట్‌పల్లి: చందంపేటలో వివేకానందుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సర్పంచ్ నాగిరెడ్డి, నాయకులు



జిన్నారం: జిన్నారంలో వివేకానందుడి చిత్రపటం వద్ద యువకులు



హత్నూర: వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేస్తున్న విద్యార్థులు



కొండాపూర్: వివేకానందుడి జయంతిలో పాల్గొన్న ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు



సంగారెడ్డి టౌన్: వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



జహీరాబాద్ టౌన్: రక్తదానం చేసినవారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న నిర్వాహకులు

శరణ మేళాకు తరలిన భక్తులు



బసవ భక్తులను సన్మానిస్తున్న జగద్గురు గంగామాతాజీ, శంకర్‌పాటిల్

జహీరాబాద్ టౌన్: కర్ణాటక రాష్ట్రం కూడల సంగం వద్ద ప్రారంభమైన 37వ శరణమేళాకు జహీరాబాద్‌కు చెందిన బసవ భక్తులు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటారు. బసవ పీఠాధిపతి మహిళా జగద్గురు డాక్టర్ గంగా మాతాజీ ఆధ్వర్యంలో ప్రారంభమైన శరణ మేళా ఉత్సవాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో రాష్ట్రీయ బసవదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ పాటిల్ పాల్గొన్నారు. అనంతరం బసవ భక్తులు జగద్గురు గంగా మాతాజీ ఘనంగా సన్మానించారు.

బోరుమోటారు పనులు ప్రారంభం



బోరుమోటారు ఏర్పాటుకు పనులను ప్రారంభిస్తున్న ఎల్లారెడ్డి

జహీరాబాద్: పట్టణంలోని శ్రీసాయినగర్ కాలనీలో పీవైఆర్ఎఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి బోరుమోటారుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ మేరకు అడగగానే బోరును తవ్వించినందుకు గాను కాలనీవాసులు ఎల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.

శ్రీరాముడి అక్షింతలు పంపిణీ



అక్షింతలను పంపిణీ చేస్తున్న గ్రామస్తులు

ఝరాసంగం(జహీరాబాద్): మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు జగదీశ్వర్, యువజన కాంగ్రెస్ విభాగం జిల్లా అధ్యక్షుడుఉదయ్ శంకర్ పాటిల్, నాయకులు సంతోష్ కుమార్ పాటిల్, శీను పాటిల్, రుద్రయ్య స్వామి, రాజేందర్ సింగ్, ప్రశాంత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'గ్యారంటీ'లను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. ఖేడ్‌లోని తన నివాసంలో శుక్రవారం సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు యాదవరెడ్డి, ఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్లు ఆనంద్ స్వరూప్ షెట్కార్, శంకర్, మాజీద్, నర్సిహులు, రామకృష్ణ, సద్దాం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు..

సిర్గాపూర్ మండలం గౌడ్‌గాంకు చెందిన వలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సిర్గాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మనీష్‌పాటిల్, నాయకులు యాదవరెడ్డి, మదుసూధన్‌రెడ్డి, రాజురెడ్డి, రాజప్ప, ప్రకాష్, గణపతిరావు, రవి, మారుతిరెడ్డి పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

ఘనంగా ముగ్గుల పోటీలు



సంగారెడ్డి టౌన్: పతంగులను ఎగురవేస్తున్న అదనపు కలెక్టర్,అధికారులు

సంక్రాంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రభుత్వ మహిళా ఉద్యోగులు రంగురంగుల ముగ్గులు వేశారు. సంగారెడ్డిలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను సంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. అనంతరం ప్రతిభ చూపినవారికి బహుమతులు ప్రదానం చేశారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సతీమణి అనుపమరెడ్డి

బండి సంజయ్‌ని కలిసిన జైపాల్‌రెడ్డి

జహీరాబాద్: బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌ను డీసీసీబీ మాజీ చైర్మన్, బీజేపీ రాష్ట్ర నాయకుడు జైపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం కరీంనగర్‌నగర్‌కు వెళ్లిన జైపాల్‌రెడ్డి అక్కడే ఉన్న బండి సంజయ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలో పార్టీ అనుసరించాల్సిన విధానంపై చర్చించారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జిన్నారం(పటాన్‌చెరు): కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గడ్డపోతారం సర్పంచ్ ప్రకాశ్‌చారి సూచించారు. జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం గ్రామంలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, వాటిని వినియోగించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రజలకు వివరించారు.

వ్యక్తి అదృశ్యం



విష్ణువర్ధన్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: భార్యతో గొడవపడి భర్త అదృశమైన సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోహీర్ మండలంలోని నాగిరెడ్డిపల్లికి చెందిన తలారి విష్ణువర్ధన్‌రెడ్డి బతుకుదెరువు కోసం భార్యతో కలిసి అమీన్‌పూర్ పరిధిలోని ఇక్రిసాట్ కాలనీలో ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే కొంతకాలంగా మద్యానికి బానిసైన విష్ణువర్ధన్‌రెడ్డి తరచూ భార్య పూలమ్మతో గొడవపడేవాడు. ఈ నెల 5వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన విష్ణువర్ధన్ తిరిగి రాలేదు. దీంతో అతడి భార్య విష్ణువర్ధన్‌రెడ్డి కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.